

# ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

ఆదివారం 31-08-2025 పేజీలు : 08


# పంచాయతీ ఎన్నికలతో ముందుకు..



వరంగల్: స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ముందుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలా, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహించాలా అనే విషయమై డైలామాలో ఉన్న ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలతోనే ముందుకు వెళ్లాలని భావిస్తున్నట్లు కనబడుతోంది. ఆ మేరకు ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. గ్రామ పంచాయతీల పాలక వర్గాల 2024 ఫిబ్రవరి మొదటి వారంలో ముగియగా, మండల, జిల్లా పరిషత్ పాలకవర్గాల పదవీ కాలం గత ఏడాది జూన్, జులై మాసాల్లో ముగిసింది. ఈ ఎన్నికలను సకాలంలో నిర్వహించని కారణంగా గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడడంతోపాటు పరిసరాల పరిశుభ్రత, పారిశు ధ్యం లోపిస్తున్నది. ప్రత్యేక అధికారుల పాలన నడుస్తు న్నప్పటికీ, స్థానిక సంస్థలకు నిధులు లేకపోవడంతో ఏమీ చేయలేని పరిస్థితి ఉంది. స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులను నిలిపి వేయడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజ ర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బిల్లుతో పాటు, 2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరిస్తూ తీసుకవచ్చిన ఆర్డినెన్స్ గవర్నర్‌కు పంపిం చగా ఆయన రాష్ట్రపతికి పంపించారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

4 లో..

- ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు ప్రకారమే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వెంటనే నిర్మాణం ప్రారంభించాలి - ములుగు జిల్లా కలెక్టర్ దివాకర

# త్రివేణి సంగమం వద్ద గోదావరి ఉగ్రరూపం

కాళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారి



3 లో..

## పాఠశాలలో కలోత్సవం



**చిట్యాల( ప్రజా జ్యోతి) ఆగస్టు 30:**
మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో కలోత్సవ కార్యక్రమాన్ని ఎంఈఓ కోడిపాక రఘుపతి ప్రారంభించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మండల స్థాయిలో నృత్యం సంగీతం చిత్రకళ కథల కలవం వైభవంగా జరిపారు. విద్యార్థులు ఆనందంగా ఉంటూ మంచి విద్యను అభ్యసిస్తూ కళాత్మక అంశాలను కూడా నేర్చుకోవాలని సందర్భంగా ఎంఈఓ కోరారు. మండలంలోని ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులు వివిధ అంశాలలో ప్రావీణ్యాన్ని చూపించడానికి పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు బొమ్మ రాజమౌళి ఉపాధ్యాయులు గడ్డం శంకర్ రామ్ నారాయణ సీఆర్పీలు హరీష్ తిరుపతి నరేష్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## హక్కులకు భంగం కలిగించద్దు




**ప్రజాజ్యోతి -మొగుళ్ళ పల్లి (ఆగస్టు 30):**
సమాజంలో ఎవరి హక్కులకు భంగం కలిగించద్దని తహసీల్దార్ సునీత, ఎస్సై అశోక్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఎస్సి కాలనిలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.కుల వివక్ష అంటరానితనాన్ని నిర్మూలించాలని అన్ని కులాలు, వర్గాల వారు సోదరాభావంతో మెలగాలన్నారు.కులమతాలకు అతీతంగా ఉంటేనే పౌర హక్కులను సమానంగా అందరూ అనుభవిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శివరామ కృష్ణ, ఎం ఈ ఓ కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి,రెవిన్యూ సిబ్బంది, ఆశా వర్కర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అవగాహన సదస్సు



**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఆగస్టు 30:**
స్థానిక ఉన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛ ఏవ హరిత విద్యాలయ ర్యాకింగ్ పై ఎంఈఓ కోడెపాక రఘుపతి అవగాహన సదస్సును ప్రధానోపాధ్యాయులకు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను శుభ్రంగా హరితవనంగా పిల్లలకు అనుకూలమైన వాతావరణాన్ని అందించాలన్నారు. ఫంక్షనల్ వాష్ సేవలు, నిర్వహణ పాఠశాల, గృహ సమాజంలోని పిల్లలలో వాష్ పర్యావరణ అనుకూల అభ్యాసాన్ని ఏకీకృతం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ పి కుసునపు కిరణ్ కుమార్ ప్రధానోపాధ్యాయులు మహేందర్ తిరుపతయ్య శ్రీనివాస్ శ్రీలత రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాకర్ కిరాణం అండ్ జనరల్ స్టోర్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**చెన్నారావుపేట ఆగస్టు 30 (ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ గ్రామంలో రైతు మిత్ర గణేష్ ని మండపం దగ్గర ప్రభాకర్ కిరాణం అండ్ జనరల్ స్టోర్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతు మిత్ర అధ్యక్షుడు సముద్రాల యాకయ్య కర్దూరి జనార్దన్ కర్దూరి రాజు మామిళ్ల రాజు మార్త దేవేందర్ సిరిగనేని వెంకటేశ్వర్లు సిరిగనేని యాదగిరి గోనె కుమార్ స్వామి గోనె రాజేందర్ పెండ్లి మోహన్ రెడ్డి ఎర్ర మల్లయ్య మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ డే నిర్వహణ

### -అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలి : సూపర్వైజర్ ఝాన్సీ రాణి

**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 30 (ప్రజాజ్యోతి) :**
అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని సూపర్వైజర్ ఝాన్సీ రాణి అన్నారు. శనివారం మండలంలోని మొండ్రాయి 1వ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఈసిసిఈ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఝాన్సి రాణి మాట్లాడుతూ పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించడం వల్ల కలిగే లాభాలను తల్లిదండ్రులకు వివరించారు. నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ చదువులతోపాటు స్వేచ్ఛ, కథలు, ఆటలు, పాటలు, శాస్త్రీయ పరిజ్ఞానం, సృజనాత్మకత, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు బోధిస్తారని, 03 నుండి 06 సంవత్సరాల పిల్లలను తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డబ్ల్యు టీ ఎం.డి. తహర బీ, ఆయా కొండమ్మ, ఆశా వర్కర్లు ప్రమీల, భాయమ్మ, తల్లులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య గౌడ్



**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 30 (ప్రజాజ్యోతి) :**
ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య గౌడ్ అన్నారు.మండల కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ భవనంలో శనివారం కల్లుగీత కార్మిక సంఘం మండల మహాసభ దేశగాని శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకటమల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గౌడులకు 15శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెచ్చిన మద్యం పాలసీ వల్ల గీత కార్మికులకు ఏమి ప్రయోజనం లేదనీ, సొసైటీ టిఎఫ్ టి గ్రామాలకు ఇవ్వాలనీ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వవలసిన పెండింగులో ఉన్న ఎక్స్గ్రేషన్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలనీ అన్నారు. సేఫ్టీ మోకులు వృత్తి చేసేవారందరికి ఇవ్వాలనీ ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పన ఎక్స్ గ్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలనీ, మెడికల్ బోర్డు విధానం తొలగించాలనీ, గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ కు ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి చేయూత పథకం ద్వారా 4వేలు ఇవ్వాలనీ, కల్లుగీత కార్మికులందరికి వృత్తికి ఉపయోగ పడే ద్విచక్ర వాహనాలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 5 వేల కోట్లు కేటాయించి టాడి కార్పోరేషన్ ని సమర్థవంతంగా నిర్వహించాలనీ, ప్రతి సొసైటికి చెట్ల పెంపకానికి 5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని ఉన్న 560 జివో అమలు చేయాలనీ లేదా కొనివ్వాలనీ, టిడిపి ప్రభుత్వం హయాంలో ఇచ్చిన 439 సొసైటీల భూములకు ఫెన్సింగ్ చేయించాలనీ, తాటి, ఈత, జీనుగు, ఖర్జూర తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలి నీరా,తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు జిల్లా కేంద్రంలో నెలకొల్పాలనీ, గౌడ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలన్నారు. తాటి ఈత చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కొత్త చట్టం తీసుకరావాలని, వేతన గీత కార్మికులకు అసోషియేట్ మెంబర్షిప్ ఇవ్వాలనీ, కనీస వేతనాలు అమలు చేయాలనీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలనీ, ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలి అన్నారు. కాంగ్రేస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలనీ, గ్రామాలలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాడిశెట్టి వెంకన్న గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్మెట శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు బాల్నే వెంకటేష్ గౌడ్, గోపా అధ్యక్షుడు కారిపోతుల దయానంద్ గౌడ్, దూలం సతీష్ గౌడ్, మల్లయ్య గౌడ్, చంద్రమౌళి గౌడ్, నర్మేట శేఖర్ గౌడ్,,పల్లె ఉప్పలయ్య గౌడ్, పనస శ్రీనివాస్ గౌడ్ ,కప్పల లింగయ్య గౌడ్, కత్తి ఉప్పలయ్య గౌడ్, అన్ని గ్రామాల గౌడ సంఘం అధ్యక్షులు, మెంబెర్స్, తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి సంగమం వద్ద గోదావరి ఉగ్రరూపం

## కాళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారి






**కాళేశ్వరం.ఆగస్టు 30,ప్రజాజ్యోతి:**
త్రివేణి సంగమం కాళేశ్వరం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. తెలంగాణ తోపాటు మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు ఉబయ గోదావరి నది ప్రాణహిత నదులు కాళేశ్వరం పుష్కర ఘాట్ ను తాకుతూ 12.60మీటర్ల ఎత్తులోఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.దింతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.అన్నారం బ్యారేజ్ లోకి 8.6లక్షల క్యూసెక్కుల నిరుచేరడం తో 66గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేశారు, దిగువన వున్నా మేడిగడ్డ ( లక్ష్మి ) బ్యారేజ్ లోకి 10 లక్షల 26వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం రాగ, మేడిగడ్డ (లక్ష్మి) బ్యారేజ్ 85గేట్లు ఎత్తి అదే లెవల్లో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.అన్నారం సరస్వతి, బ్యారేజ్. మేడిగడ్డ బ్యారేజ్ ల బ్యాక్ వాటర్ వల్ల వందలాది ఎకరాల పత్తి, వరి పంటలు నీటమునిగి పోయి రైతులు తీవ్రంగా నష్టంపోయారు.

# బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట రైతు ధర్నా కార్యక్రమము

## ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



**చెన్నారావుపేట ఆగస్టు 30(ప్రజా జ్యోతి):**
గత రెండు నెలలుగా రైతులు యూరియా కోసం ఎదురుచూస్తున్నారు పంటలకు సరైన సమయంలో అందించవలసిన ఎరువులు దొరకక రైతులు క్యూ లైన్ లలో కుటుంబాలతో సహా నిలబడుతున్నారు.రైతులకు 2 లక్షల రుణమాఫీ అని చెప్పి మోసం చేశారు ,40% మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదు. 2 లక్షలకు పైబడి బాకీ ఉన్నా రైతులు బ్యాంకులలో పుస్తెలు కూదపెట్టి అప్పును కట్టారు.ఆ రైతులకు 2 లక్షల రుణామాఫీ వెంటనే చెల్లించాలనిసన్నావడ్లకు క్వింటాకు అ 500 రూపాయలు బోనాస్ అని చెప్పి మూడు నెలలు అవుతుంది, వడ్లు అమ్ముకున్న కాంగ్రెస్ నాయకులు కమిషన్ తీసుకున్నారు, పత్తా లేకుండా పోయినారు.**మూడు నెలలు అయినా 500 రూపాయల బోనస్ ఇవ్వలేదు.** చేన్నారావుపేట మండలంలోని 2 వేల 3 వందల 11 మంది రైతులకు 5 కోట్ల 96 లక్షల బోనస్ బాకీ ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం నర్సంపేట నియోజకవర్గం లో 28 వేల 500 మంది రైతులకు 29 కోట్ల 50 లక్షల రూపాయలు బాకీ ఉన్నారు సన్నవడ్లకు బోనస్ డబ్బులు యురియా కు దిక్కులేదు , యూరియా గురించి సమీక్షించే నాధుడే లేడు, రైతుల పట్ల అవగాహన ఉన్నవాడు ప్రజా ప్రతినిధి కాలేదు, దున్నపోతు మీద వర్షం పడినట్టు గెలిచిన ఎమ్మెల్యే కానీ , జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించే మంత్రులు గాని, ముఖ్యమంత్రి గానీ ఒక్కరు కూడా రైతుల పక్షాన ఆలోచి%శీ%చే పరిస్థితి లేదు పత్తి పంటకు , ప్యాడీ , మొక్కజొన్న పంటకు గ సకాలంలో యూరియా వాడాలి ఎదుగుదల ఉంటది, అదను దాడిన తర్వాత యూరియాకు ఉపయోగం లేదు, మానసిక ఒత్తిడికి రైతులు గురి అవుతున్నారు. బాలు నాయక్ గిరిజన బిడ్డ పర్వతగిరి మండలం తండాలో తన మూడెకరాల పంటను తీసేసుకునే దుస్తికి వచ్చింది. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు, మంత్రులు, సిగ్గుపడాలని డిమాండ్ చేస్తున్నాం. వెంటనే ఈ సమస్యలను నెరవేర్చి సమీక్ష నిర్వహించి ఎక్కడైతే యూరియా కొరత ఉందో అక్కడికి వెంటనే యురియా సరఫరా ప్రారంభించాలని , రుణమాఫీ సంపూర్ణంగా పూర్తి చేయాలని, 500 వందల బోనస్ వెంటనే చెల్లించాలని రాష్ట్రంలో రైతులకు 1266 కోట్ల రూపాయలు బాకీ ఉన్నారు ఉమ్మడి వరంగల్ జిల్లాలో 258 కోట్ల రూపాయలు బాకీ ఉన్నారు.. ప్రస్తుతం వరంగల్ జిల్లాలో 66 కోట్ల రూపాయలు బాకీ ఉన్నారు ఈ బాకీ వెంటనే చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపిటిసిలు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏరువాక సాగుబడి అవగాహన కార్యక్రమం

**నల్లబెల్లి ఆగస్టు 30 (ప్రజాజ్యోతి):**
నల్లబెల్లి మండలం బుచ్చిరెడ్డిపల్లిలో శనివారం ఏరువాక సాగుబడి అవగాహన కార్యక్రమం నిర్వహించారు మండలవ్యవసాయ అధికారి రజిత బన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రైతులకు వరి, ప్రత్తి, మొక్కజొన్న, కంది పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు అందించారు జాతీయ ఆహార భద్రతా మిషన్ కన్సల్టెంట్ పి.సారంగం రైతుల క్షేత్రాలు సందర్శించి




మార్గదర్శకాలు ఇచ్చారు రైతులు రసాయనిక ఎరువులు, కలుపు మందుల వినియోగం, పురుగుమందుల నియంత్రణ పద్ధతులు, నీటి నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు నానో యూరియా, నానో డిఏపీ వాడకం ద్వారా ఖర్చు తగ్గించి దిగుబడులు పెంచుకోవచ్చని సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విశ్వభాను స్థానిక రైతులు పాల్గొన్నారు.

# గిద్దె ముత్తారంలో ఈసీసీఈ డే

**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఆగస్టు 30:**మండలంలోని గిద్దె ముత్తారంలో



అంగన్వాడి టీచర్ తిరుమల ఏర్పాటుచేసిన ఈ సిసి ఈ డే కార్యక్రమంలో సూపర్వైజర్ జయప్రద హాజరై మాట్లాడారు. ఈసీసీ డే అంటే అంగనవాడి కేంద్రాలలో ప్రతి నెల చివరి శనివారం జరుపుకునే రోజుగా పూర్వ ప్రాథమిక విద్య రోజు అని వివరించారు. మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలని అంగన్వాడీ కేంద్రాలకు పంపించి నర్సరీ ఎల్కేజీ యూకేజీ చదువుతోపాటు మంచి క్రమశిక్షణతో పిల్లలు ఎదగడానికి అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం సృజన మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

# పట్టా పేరుతో భూములు లాక్కుంటే తరిమి కొడదాం

## ౼అజ్మీరా పూల్ సింగ్ నాయక్

## రాష్ట్ర అధ్యక్షులులంబాడి హక్కుల పోరాట సమితి



**మహాముత్తారం,ఆగస్టు30.ప్రజాజ్యోతి:**
నిమ్మగూడెం గ్రామానికి సంబంధం లేని ముక్తేదారు జగన్నాధ రావు నిజామాబాద్ జిల్లా అటవీ శాఖ అధికారి వారి బంధువుల పేర్ల పై గిరిజనులను తెలియకుండా 1956 సంవత్సరంలో 600 ఎకరాల భూమిని పట్టా చేసుకున్న పట్టాలను రద్దు చేయాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాల ద్వారానే భూమిని సాధించుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మేరా పూల్ సింగ్ నాయక్ పిలుపునిచ్చారు.నిమ్మగూడెం గ్రామంలో ప్రజా దర్బార్ నిర్వహించి మాట్లాడారు.ఈ భూమిలో నిమ్మగూడెం గ్రామానికి చెందిన గిరిజన, హరిజన, బలహీన వర్గాలకు చెందిన రైతులు భూమిని సాగు చేసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని వారి పట్టాలను రద్దుచేసి ముఖ సర్వే చేసి ఇక్కడ ప్రజలకు పట్టాలు అందించాలని కోరారు.తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు కిరణ్ మాట్లాడుతూ ప్రజల ఆర్థిక పరిస్థితులు చూసి కొంతమంది మాజీ నక్సరేట్లు రంగ ప్రవేశం చేసి తెల్ల కాగితాలపై సంతకాలు చేయించుకొని డబ్బులు పంచుతున్నారని మీ పద్ధతులను మార్చుకోకుంటే ప్రజాక్షేత్రంలో గెలుచుకుంటామని కిరణ్ పేర్కొన్నారు. కొంతమంది నిమ్మగూడెం గ్రామానికి చెందిన మధ్యవర్తులను డబ్బు ఆశ చూపి ప్రజలను మోసం చేస్తున్నారని వారు ఆలోచన చేయాలని హితువు పలికారు. ఆదివాసి హక్కుల సంఘీభావ వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అయిత బాపు మాట్లాడుతూ కొమరం భీమ్ అంబేద్కర్ వారసులమని నిమ్మగూడెం వాసులు గత భూ పోరాటంలో భూ కబ్జా చేసిన ఆంధ్ర వారిని తరిమికొట్టిన చరిత్ర ఈ గ్రామానికి ఉందని గత చరిత్రను మర్చిపోకుండా భూమినీ మన నుండి లాక్కుని ప్రయత్నం చేస్తున్న వారిని తరిమికొట్టే పరిస్థితి నెలకొందని ఆయన వివరించారు. గతంలోనే 28 మంది ఆదివాసులపై పోలీసులు కేసులు పెట్టారని నేడు కూడా నలుగురు పై కేసు పెట్టి బెదిరిస్తున్నారని కేసు పెట్టిన ఆజాంగర్ గ్రామానికి చెందిన వారు కేసును వెనక్కి తీసుకోవాలని కోరారు.ఇక్కడ ప్రజల నుండి భూమి లాక్కునే ప్రయత్నం చేస్తున్న కుట్ర దారులైన మహాముత్తారం మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులను సస్పెండ్ చేయాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు.మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని 1956 లో అక్రమ పట్టాలను చేసుకున్న వారి పేర్లపై పట్టాలను రద్దు చేయించి, ముఖ సర్వే చేయించి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రామగిరి రాజు తెలంగాణ రైతు పోరాట వేదిక అధ్యక్షులు రమేష్ తో పాటు గ్రామానికి చెందిన ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యలో రాణించాలి ఉత్తమ ఫలితాలు సాధించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్, ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి : పింకేష్ కుమార్**

**జనగామ జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులు విద్యలో రాణించి, ఉత్తమ ఫలితాలు సాధించాలని, విద్యార్థులకు విద్యాపరంగా అన్ని వసతులు కల్పించామని, విద్యా శాఖ అధికారులు పాఠశాలల నిర్వహణపై దృష్టి పెట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యా శాఖ అధికారి పింకేష్ కుమార్ అన్నారు. శనివారం జనగామ రూరల్ మండలంలోని ఓబుల్ కేశ్వాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ను అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూల్ రికార్డ్స్ పరిశీలించారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల నమోదును అడిగి తెలుసుకున్నారు.అధికారులతో పర్యవేక్షిస్తూ పాఠశాల ఆవరణ, వంటగది లను సందర్శించి పరిశుభ్రతను పరిశీలించారు. వృధా సామాగ్రిని తొలగించాలని ఆదేశించారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. పిల్లల సదుపాయాలలో ఏమైన ఇబ్బంది ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ మెటీరియల్, స్పోర్ట్స్ రూమ్,




లైబ్రరీ బుక్స్ షెల్ఫ్ మొదలైనవి పరిశీలించారు. ఆర్ వో ప్లాంట్ సక్రమంగా పంచేస్తుందా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థులకు అందజేస్తున్న యూనిఫారాలు, నోట్‌బుక్స్, పాఠ్య పుస్తకాలపై దృష్టి పెట్టాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారులు, ఎంపిడిఓ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**- ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు ప్రకారమే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి**

**- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వెంటనే నిర్మాణం ప్రారంభించాలి**

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారమే లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. శనివారం వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారమే నిర్మించుకుంటేనే 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయంకు అర్హులు అవుతారని తెలిపారు. నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించి పలుసూచనలు చేశారు.గ్రామంలోఇందిరమ్మ ఇండ్లు మంజూరై నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..వెంటనే నిర్మాణం ప్రారంభించాలని సూచించారు.ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు చేపట్టి పూర్తిచేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో ప్రోత్సహించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణపు పనులు పూర్తి చేయడంలో జిల్లాను అగ్రగామిగా ఉంచాలని అన్నారు.ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు అందిస్తామని లబ్ధిదారులకు తెలియ జేయాలన్నారు. లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇండ్లనిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ



జరపాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం అడవి రంగాపూర్ ఎర్రకుంట చెరువు మత్తడి క్రింద నున్న రోడ్డు కాజువే భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహానికి తెగిపోయినందున తాత్కాలిక మరమ్మతులను జిల్లా కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ నారాయణ,డిఈ రవీందర్ రెడ్డి,ఎంపిడిఓ రాజు,పంచాయితీ కార్యదర్శులు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితాలో అభ్యంతరాల స్వీకరణ

**హసన్ పర్తి, ఆగస్టు-30(ప్రజాజ్యోతి):** రబోయే గ్రామపంచాయతీ ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ కార్యక్రమం శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగింది.ఎంపీడీవో రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ం రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఎటువంటి చేర్పులు, మార్పులు, పొరపాట్లు గానీ, అభ్యంతరాలు గానీ ఉంటే వెంటనే తెలియజేయాలి అని సూచించారు.అలాగే పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తాగునీరు, లైటింగ్, మరుగుదొడ్ల వంటి ప్రాథమిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని పార్టీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఇకపోతే, కార్పొరేషన్ పరిధిలో ఉన్న కొందరు ఓటర్లు గ్రామపంచాయతీ జాబితాల్లో ఉన్నారనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. అలాంటి సందర్భాల్లో సంబంధిత పేర్లు



తొలగించాలని కూడా కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజనీ కుమార్, సిపిఐ జాతీయ సీనియర్ నాయకుడు మోతె లింగారెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పాటు ఎంపీఓ కర్ణాకర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు యోధునికి ఘన నివాళి




**వెంకటాపురం ఆగస్టు 30 (ప్రజాజ్యోతి) :** నిస్వార్థమైన కమ్యూనిస్టు యోధుడు కడవరకు ఎర్రజెండా వీడని వ్యక్తి,పీడిత ప్రజల కోసం దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా పోరాడిన నాయకుడు గ్యానం సారయ్య అని సిపిఎం పార్టీ నాయకులు అన్నారు.మండలంలో పార్టీని బలోపేతం చేయడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని సిపిఐ(ఎం)కార్యదర్శివర్గ సభ్యుడు బందారి రవికుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డిలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.శనివారం కుమ్మరి శ్రీను అధ్యక్షతన స్థానిక సొసైటీ కార్యాలయం మండపం వద్ద జరిగిన గ్యానం సారయ్య నాలుగవ వర్ధంతి సందర్భంగా నాయకులు,కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బందారి రవికుమార్,కృష్ణారెడ్డి మాట్లాడుతూ..మండలంలో ప్రజలకు,పార్టీలో కార్యకర్తలకు సుపరిచితమైన పేరు గ్యానం సారయ్యది అన్నారు.మండలంలో తునికాకు కట్టరేటు,కూలి రేటు,జమీందారీ వ్యవస్థకువ్యతిరేకంగాపోరాడినవ్యక్తిసారయ్యఅన్నారు.నిర్బంధాలు,పెత్తందారీ వ్యవస్థకు ఎదురొడ్డి నమ్మిన సిద్ధాంతం కోసం మండలంలో పార్టీ ఎదుగుదలకు పాటుపడ్డారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ,జిల్లా కార్యదర్శి సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి,ఎండి దావూద్,కొప్పుల రఘుపతి,వంకా రాములు,మండల కార్యదర్శి గ్యానం వాసు,నాయకులు చారి,మాణిక్యం పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ప్రభుత్వం వెంటనే ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలి

**ం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాములు**



**హసన్‌పర్తి, ఆగస్టు-30(ప్రజాజ్యోతి):** ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఐ(ఎం) పార్టీ హసన్‌పర్తి మండల కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు తీవ్రంగా విమర్శించారు. శనివారం చింతగట్టు గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను పరిశీలించిన ఆయన మాట్లాడారు.గ్రామ పంచాయితీ సమయంలో నిర్మించిన డ్రైనేజీ మోరీలు పూర్తిగా చెడిపోయి నేలమట్టమయ్యాయని, కొత్తగా మోరీలు వేయకపోవడంతో నీరు నిల్వవ్వడం, దాని వల్ల దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారని వివరించారు. గ్రామంలో వీధి దీపాలు నిత్యం వెలిగిపోతున్నా పట్టించుకునే వారే లేరని ఆవేదన వ్యక్తం చేశారు.మిషన్ భగీరథ పైపులైన్ వేసి అంతర్గత రహదారులు దెబ్బతిన్నప్పటికీ ఇప్పటికీ మరమ్మతులు చేయలేదని, త్రాగునీటి సరఫరా కూడా సక్రమంగా జరగడం లేదని ఆయన మండిపడ్డారు. స్మశానవాటికకు పోలు పాతి రెండు సంవత్సరాలు గడిచినా, లైట్లు అమర్చకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని రాములు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్, గ్రామ కమిటీ సభ్యులు పుల్ల పావని, నద్దునూరి లలిత, నోముల సారయ్య, నమిండ్ల పూలమ్మ, పుల్ల అనిత తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 2న ఫోటో ఓటర్ల తుది జాబితా విడుదల

**ఎంపీడీవో పసరగొండ రవి**

**నల్లబెల్లి ఆగస్టు 30( ప్రజా జ్యోతి ):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో స్థానిక గ్రామ గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా శనివారం మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో పసరగొండ రవి. అన్ని పార్టీల ప్రతినిధుల తో సమావేశం ఏర్పాటు చేసి రాజకీయ పార్టీల ప్రతినిధుల అభ్యంతరాలు స్వీకరించడం జరిగింది ఓటర్ల డ్రాఫ్టింగ్ అభ్యంతరాలను స్వీకరించి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటో ఓటర్ల జాబితాను వార్డుల వారీగా తేదీ 02.09.2025 రోజున తుది జాబితా ప్రకటించ బడును అని తెలిపారు నల్లబెల్లి మండలంలో 29 గ్రామపంచాయతీలు. 252 వార్డులు ఉన్నాయని తెలిపారు ఈ కార్యక్రమం లో మండల స్పెషల్ ఆఫీసర్ దేవేందర్. సూపర్ డెంట్ అభిద్ అలీ. పి ఆర్ ఏఈ అమీర్.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల



అధ్యక్షులు బానోత్ సారంగపాని, బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్, ఎం సి పి ఐ.పార్టీ మండల అధ్యక్షులు దామా సాంబయ్య వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్స్ కు పోలీసుల కౌన్సెలింగ్-గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు

**భీమదేవరపల్లి, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి):**
గ్రామాల్లో జరిగే గొడవలు, పంచాయతీలలో జోక్యం చేసుకుంటే కఠిన చర్యలు తప్పవని ముల్కనూరు ఎస్సై రాజు రౌడీ షీటర్లను, అనుమానితులను హెచ్చరించారు. శనివారం ముల్కనూరు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన ఈ .విషయం స్పష్టం చేశారు. ?శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే సహించేది లేదని అన్నారు. ?గ్రామాల్లో శాంతిభద్రతలను కాపాడటం అందరి బాధ్యత అని ఎస్సై రాజు గుర్తుచేశారు. ఎవరైనా శాంతికి భంగం కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రౌడీ షీటర్లు,




అనుమానితులు పాల్గొన్నారు.

# .సెప్టెంబర్ 13న జరుగు జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలి

**జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్ పర్సన్, ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి) :**
జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ,జనగాం( కోర్టు ) శనివారం జిల్లా కోర్టు హాల్లో జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్ పర్సన్, ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ ఆధ్వర్యంలో కోఆర్డినేషన్ మీటింగ్ మరియు జాతీయ లోక్ అదాలత్ మీటింగ్ నిర్వహించడం జరిగినది. ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ సెప్టెంబర్ 13 రెండవ శనివారం నాడు జరుగు జాతీయ లోక్ అదాలత్ కు ఎక్కువ మొత్తంలో కేసులు పరిష్కారము అయ్యే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. పోలీస్ శాఖ వారిని ఉద్దేశిస్తూ రాజీ పడ తగ్గ క్రిమినల్ కేసులను పరిష్కరించాలి అని అన్నారు. డిసిపి బి. రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ జనగాం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో సర్కిల్ ఇన్స్పెక్టర్లు, స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ ఎస్ఐ లకు అన్ని పోలీస్ స్టేషన్ లలో పెండింగ్ లో ఉన్న రాజీ పడ తగ్గ క్రిమినల్ కేసెస్ లను ఎక్కువ మొత్తంలో పరిష్కరించుకోవాలని సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ తో పాటు సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ ,సీనియర్ సివిల్ జడ్జి ఈ సుచరిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శశి, డిసిపి బి. రాజమహేంద్ర నాయక్, ఆర్డిఓ కే. గోపిరామ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి. సుహాసిని ,ఏసిపి ఏ.నర్సయ్య, ఘన్పూర్ ఎసిపి ఆర్.బీమ శర్మ, గవర్నమెంట్ ప్లీడరు రామ్మోహన్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ హరిచంద్ర ప్రసాద్ ,జనగాంలో ఉన్న సీఐ సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్లు అందరూ ఈ జాతీయ లోక్ అదాలత్ సమావేశంలో పాల్గొన్నారు.

# నాగలింగేశ్వరస్వామి రెడ్డిగుడికి దుపాదీప నైవేద్యనికి వితరణ

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 30:**
గణపురం మండల కేంద్రం లోనిశ్రీ నాగలింగేశ్వర స్వామి రెడ్డి గుడి దేవాలయం శనివారం స్వామివారికి ధూపదీప నైవేద్యానికి 2500 అందించిన దాతలు తాళ్లపల్లి రాజమ్మ సమ్మయ్య కుమారుడు తాళ్లపల్లి సదానందం ఐమా ఈ దంపతులు స్వామి వారికి ధూపదీప నైవేద్యానికి 2500 రూపాయలు అందించడం జరిగింది ఆ స్వామివారి కృపాకర్షణ వారిపై ఉండాలని ఆశిస్తూ ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.



# బోర్ వెల్ కు సహకరించండి

**-కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్**



**మహాముత్తారం,ఆగస్టు 30. ప్రజాజ్యోతి:**
మీనాజీపేట గ్రామములో అటవీ పట్టాలు పొందిన వారి భూమిలో గతములో బోర్ వెల్ వెయ్యాలని తీర్మానించారు.బోర్ వెల్ వేసే క్రమములో సంబంధిత అటవీ అధికారులు అభ్యంత్యరం తెలపడంతో విషయం తెలుసుకున్న కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్ శనివారం తనిఖీ చేసి బోర్లు వేసే విషయమై ఎలాంటి అభ్యంతరం తెలుపకుడదని అటవీ అధికారులకు సూచించారు.ఆయన వెంటే స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ అటవీ అధికారులు ఉన్నారు.

## మంత్రిని కలిసిన మండల అధ్యక్షుడు

**వెంకటాపురం,ఆగస్టు 30 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలం శనివారం నుండి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో మండలంలోని వివిధ సమస్యలపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుతో కలిసి ప్రగతి భవన్ లో రెవెన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ..వెంకటాపురం మండలానికి మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి అతి తక్కువగా కేటాయించారని,నీరు పేదలు అధికంగా ఉన్నారని,ప్రత్యేక ప్యాకేజీలో భాగంగా ఎక్కువ మొత్తంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మంత్రిని కోరడం జరిగిందని అన్నారు.అలాగే మండలంలోని ప్రధాన సమస్య అయిన రోడ్లు,పాలెం వాగుపై బ్రిడ్జి పనులు త్వరగా చేపట్టాలని మంత్రిని కోరామని,సమస్యలు విన్న మినిస్టర్ సానుకూలంగా స్పందించారని సయ్యద్ హుస్సేన్ తెలిపారు.



## ఘనంగా కీర్తిరెడ్డి జన్మదిన వేడుకలు

**టేకుమట్ల ఆగస్టు 30 ప్రజాజ్యోతి న్యూస్:**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి ని హనుమకొండ లోని వారి నివాసంలో పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతల నిశిధర్ రెడ్డి,టేకుమట్ల మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్.అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజులలో బిజెపి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి భూపాలపల్లి నియోజకవర్గంలో గ్రామ గ్రామాన బిజెపి పార్టీ బలోపేతంచేస్తామని రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం, భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కీర్తిరెడ్డి గెలుపు పొందె వరకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేస్తామని అన్నారు.కీర్తిరెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో చల్లంగా చూడాలని రాజకీయాలలో ముందంజలో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాము అని తెలిపారు.



# కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 30:**
వినాయక చతుర్థి నవరాత్రి వేడుకల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలోని కార్పెంటర్ కాలనీలో యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గణపతి వద్ద పూజా కార్యక్రమాలను కోటగుళ్లు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీడీవో ఎల్ భాస్కర్ భూపాలపల్లి జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, బి ఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, బైరగాని కుమారస్వామి గౌడ్ తదితరులు ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ



సభ్యులు, నాగపురి శ్రీనివాస్ గౌడ్, రౌతు కిషోర్, తోట నవీన్ కుమార్ ,కొయ్యల గౌతమ్ గౌడ్, బాలాజీ నవీన్, నాగరాజు, గొర్రె ఎల్లన్న, పెద్ది ప్రశాంత్ కాంబత్తుల ప్రభాకర్ యువసేన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**ఉద్యమకారులకు వెంటనే ఉపాధి కల్పన చేపట్టాలి**

**ఉద్యమకారుడు పరికి కోర్నేలు డిమాండ్.**

**నల్లబెల్లి ఆగస్టు 30 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం మలిదశ ఉద్యమాన్ని జేఏసీ రూపంలో సుమారు 13 సంవత్సరాలు నిర్విరామంగా చేసిన ఉద్యమకారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చి ఉద్యమకారులకు వెంటనే ఉపాధి కల్పన చేపట్టాలని అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు తెలంగాణ సీనియర్ ఉద్యమకారుడు పరికి కోర్నల్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో శనివారం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో బలిదానాలతో పాటు ఆర్థిక శారీరక ఇబ్బందులు ఎదుర్కొని అనేక పోలీస్ కేసులు లాఠీ దెబ్బలు భరించి చిట్ట చివరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పరచుకున్న తర్వాత ఉద్యమకారులు ఉపాధి కల్పన లేక దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారని ఆయన



ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా ఉద్యమకారులకు 250 గజాల స్థలం కేజీ టు పీజీ ఉద్యమకారుల పిల్లలకు విద్యను ఉచితంగా అందించి ఆరోగ్య భద్రత బీమా సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రవేటు రంగాలలో ఉద్యమకారులతో పాటు ఉద్యమకారులకు సంబంధించిన పిల్లలకు భవిష్యత్తు దృశ్య ఉపాధి కల్పన కల్పించి ఆర్థికంగా ఎదిగేలా చూడాలని లేనిపక్షంలో రాజకీయాలకు పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ సమయంలో జరిగిన ఉద్యమాన్ని గుర్తు చేసే విధంగా మళ్లీ ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో కొయ్యల రవీందర్. పోలేపాక అరుణ్ కనకం సాల్మన్ పరికి నందం. జేఏసీ అమాలి సంఘం అధ్యక్షుడు కనకం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కుడికి సింగరేణి అధికారుల వత్తాసు

**-ఫోర్జరీ కేసు నమోదైనా టెండర్ ఇవ్వడమేంటి-అసోసియేషన్ పేరుతో లక్షలు వసూలు**

**-అక్రమాలు పాల్పడ్డ అసోసియేషన్ అధ్యక్షుడిపై చర్యలు తీసుకోవాలి-అసోసియేషన్ కమిటీ సభ్యులు**




**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 30:**
గణపురం మండలం లో శ్రీ బాలాజీ ల్యాండ్ లూజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మిట్టపల్లి చిన్న భద్రయ్యపై ఫోర్జరీ ఆరోపణలు ఉన్నప్పటికీ, సింగరేణి అధికారులు ఆయనకు టెండర్‌లు కట్టబెడుతున్నారని అసోసియేషన్ కమిటీ సభ్యులు ఆరోపించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ సభ్యులు ఈ విషయాన్ని వెల్లడించారు. 2021లో 27 మంది సభ్యులతో శ్రీ బాలాజీ ల్యాండ్ లూజర్స్ అసోసియేషన్‌ను స్థాపించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అసోసియేషన్‌కు టెండర్ లభించిన సందర్భంలో, అధ్యక్షుడు మిట్టపల్లి చిన్న భద్రయ్య 40 మంది నుండి ఒక లక్ష నుండి రెండు లక్షల రూపాయల వరకు వసూలు చేసి ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పినట్లు ఆరోపించారు. ఈ విషయాన్ని ప్రశ్నించిన కమిటీ సభ్యుల సంతకాలను ఫోర్జరీ చేసి, వారిని అసోసియేషన్ నుండి తొలగించినట్లు వారు పేర్కొన్నారు. ఈ ఫోర్జరీ ఆరోపణలపై 2024 సెప్టెంబర్ 26న స్థానిక పోలీస్ స్టేషన్‌లో భద్రయ్యపై ఫిర్యాదు చేయగా, అప్పటి సబ్-ఇన్‌స్పెక్టర్ వివిధ సెక్షన్‌ల కింద కేసు నమోదు చేశారని, అయినప్పటికీ, సింగరేణి సివిల్ అధికారులు భద్రయ్యకు మద్దతుగా టెండర్‌లు కట్టబెడుతున్నారని కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సింగరేణి అధికారులకు పలుమార్లు మెమోరాండం ద్వారా ఫిర్యాదు చేసినప్పటికీ, ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు తెలిపారు. సింగరేణి అధికారులు విజిలెన్స్ ఎంక్వైరీ జరపాలని కోరినప్పటికీ, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కమిటీ సభ్యులు ఆరోపించారు. ఈ చర్యలు చట్టవిరుద్ధమని, భద్రయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అసోసియేషన్‌ను రద్దు చేయాలని అంబటి శీను, గుండ్ల సమ్మయ్య, కుక్కముడు కుమారస్వామి, కొడారీ ఓదెలు, దూడపాక సంపత్‌లు డిమాండ్ చేశారు.

# అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులకు డీజే బాక్స్ సెట్ పంపిణీ

**బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి ఆగస్టు 30 ప్రజా జ్యోతి:**
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులకు డీజే బాక్స్ సెట్ ను పంపిణి చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోఎస్సి కాలనీ లో 3 వ వార్డ్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యుల వినతి మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీజే బాక్స్ సెట్ ను పంపిణి చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులపరుపటి శ్రీనివాస్ రెడ్డి. కొబ్బరికాయ కొట్టి డీజే బాక్స్ లను ప్రారంభించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు పెరటి యాదవ రెడ్డి, ఐరెడ్డి వెంకన్న, గబ్బేట కొమురయ్య, గబ్బేట యాకయ్య, గాడిపెల్లి రాములు, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, చిర్ర దర్గయ్య, యూత్ అసోసియేషన్ సభ్యులు చిర్ర సుధాకర్, గాడిపెల్లి సాయి కిరణ్, లింగాల శ్రీనివాస్, గాడిపెల్లి శ్రీనాథ్, చిర్ర వికాస్, గాడిపెల్లి వేణు, చిర్ర ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో మెడికల్ ఆఫీసర్ నిహారిక పూజలు

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 30:**కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో మండలంలోని సీతారాంపూర్ పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుద్దాల నిహారిక శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందిస్తాం

**విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ మల్హార్ నాయక్**

**11కేవీ బుద్ధారం ఫీడర్ లో కొత్త బ్రేకర్ ఏర్పాటు**

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 30:** వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందిస్తామని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ మల్హార్ నాయక్ అన్నారు. 11 కెవి బుద్ధారం లీడర్ కు నూతనంగా బ్రేకర్ ఏర్పాటు చేసినట్లు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బ్రేకర్ అమర్చడం వల్ల నగరంపల్లి, బుద్ధారం వినియోగదారులకు విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించడం జరుగుతుందని తెలిపారు ఆయన చేతుల మీదుగా కొత్త బ్రేకర్ ను ఛార్జ్ చేశారు. వారి వెంట డిఇ పాపి రెడ్డి ఏ డి ఈ ప్రొటెక్షన్ ప్రశాంత్ రెడ్డి ఏఈ వెంకటరమణ సబ్ ఇంజనీర్ రజినీకాంత్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## మమతా నగర్ లో మహా అన్నదానం



**పరకాల, ఆగస్టు 30, (ప్రజా జ్యోతి):**
పరకాల పట్టణంలోని పదో వార్డు మమత నగర్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో గణేష్ విగ్రహ దాత తాళ్లపల్లి వెంకటేశ్వర్లు కవితల సహకారంతో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడుతున్న నేపథ్యంలో మమతా నగర్ కాలనీవాసులు ముప్పిడి రంజిత్ మమత, దార్న రవీందర్ సత్యవతి లచే స్వామివారి సన్నిధానంలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ నేపథ్యంలో శనివారం రోజున నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంకు విచ్చేసి కార్యక్రమమును విజయవంతం చేసిన కాలనీవాసులకు భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆపన్నహస్తం కోసం ఎదురు చూపు

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**ములుగు జిల్లా కన్నాయి గూడెం



మండలంలోని గుర్రేవుల గ్రామంకు చెందిన చెన్నూరు స్వరూప భర్త సారయ్య గత రెండు నెలల నుండి గొంతు నొప్పి రాగ ఇటీవల వారం రోజుల క్రితం హన్మకొండ కూరపాటి మల్టి స్పెషాలిటి ప్రైవేట్ హాస్పిటల్ లో జాయిన్ చేపించారు. టెస్టులు చెసి గొంతులో గడ్డలు అయ్యాయని డాక్టర్స్ చెప్పి ఆపరేషన్ చేయవలసిందిగా వైద్యులు తెలిపారు. ఒక్క రోజు ముందు ఆపరేషన్ అయ్యింది. డిశార్జి చేయాలంటే హాస్పిటల్ లో లక్ష రూపాయలు కట్టవలసి ఉంది. స్వరూప భర్తసారయ్య కూలి పని చేస్తే గాని కుటుంబం గడవని పరిస్థితి. హాస్పిటల్ లో లక్ష రూపాయలు కట్టే స్థోమత లేకపోవడంతో దాతలు ఆర్థిక సహాయం చేసి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆ కుటుంబం దీనస్థితిలో వేడుకుంటున్నారు. ఆర్థిక సాయం ముప్పనపల్లి సహాయనిధి అబ్బు సతీష్ 9440226110 కు చేయాలని కోరారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల తనిఖీచేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్.



**కాళేశ్వరం. ఆగస్టు 30.ప్రజాజ్యోతి:**
కాళేశ్వరం లోని గిరిజన ఆశ్రమ పాఠశాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ)విజయలక్ష్మి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు వచ్చి న ఆమె స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ లను, సందర్శించి హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల ముఖాముఖి లో పాఠశాల లో వసతి, భోజన సౌకర్యాలపై మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే మీరందరూ కష్టపడి చదువుకోవాలని అదేవిధంగా భవిష్యత్తులో మీరు ఏమి కావాలని అనుకుంటున్నారని పిల్లలతో మాట్లాడుతూ అడిగింది. పిల్లలు మేము భవిష్యత్తులో కలెక్టర్,టీచరు, డాక్టర్లు కావాలని అనుకుంటున్నామని తెలిపారు. ఆమె వెంట మహాదేవపూర్ ఎంపీడీవో రవీంద్రనాథ్, ఎంపీవో ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో మండల పరిషత్ కార్యాలయములో సమావేశము



**లింగాల గణపురం, ఆగస్టు,30 (ప్రజాజ్యోతి):**
మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టోరల్ ముసాయిదా పోలింగ్ స్టేషన్ డ్రాఫ్ట్ ముసాయిదా పై 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు'2025 నిమిత్తము మండలములోని 21 గ్రామ పంచాయతీల యందు డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టోరల్ ముసాయిదాను, మండల ప్రజా పరిషత్, కార్యాలయంలో నోటిసు బోర్డుపై పోలింగ్ స్టేషన్ డ్రాఫ్ట్ ముసాయిదా ను ప్రదర్శించడము జరిగినది. అని ఇట్టి డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టోరల్ ముసాయిదాపై మరియు పోలింగ్ స్టేషన్ డ్రాఫ్ట్ ముసాయిదా పై ఏవేని అభ్యంతరముల గురించి చర్చించుటకు గాను మండలములో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవో రఘురామకృష్ణ ఆధ్వర్యంలో సమావేశము నిర్వహించారు. కార్యక్రమములో సూపరింటెండెంట్ సీతారాం నాయుడు, నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదునూరి వీరన్న , బిజెపి నాయకులు జనగామ వ్యవసాయం మార్కెట్ డైరెక్టర్ నీలం మోహన్, జనగామ మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు , జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిటకోరు సంపత్ , మండల సోషల్ మీడియా కన్వీనర్ దేవరాయ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కీర్తి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన గణపురం మండల బిజెపి నాయకులు



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 30:**
గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో శనివారం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సాంబమూర్తి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నవీన్ రావు హనుమకొండలో కీర్తి సత్యపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దుగ్గిశెట్టి పున్నమి చందర్, బూత్ అధ్యక్షులు కాశట్టి సాయి కుమార్, కంకణాల వంశీ, కూకట్ల నరేందర్, వేముల వంశీ, ఇసంపల్లి భారతమ్మ, మండల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి టి ఎల్ ఎం మేళా





**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (ఆగష్టు 30):**
మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టి ఎల్ ఎం (టీచింగ్ లర్నింగ్ మెటీరియల్) మండల స్థాయి కృత్య మేళాను మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యార్థులకు సులభంగా అవగాహన కల్పించడానికి ఉపయోగించే కృత్యాలతో హాజరై మేలా నిర్వహించారు. ఈ కృత్య మేళాకు తహసిల్దార్ సునీత, ఎంపీడీవో సురేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మేళాను ప్రారంభించారు. బోధనోపకరణలను పరిశీలించి, తరగతి గదిలో వాటిని ఉపయోగించే తీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ ఉపయోగించటం ద్వారా బోధన సులభతరమై విద్యార్థి త్వరగా నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నేర్పటంలో సృజనాత్మకతను చూపాలన్నారు. ఉపాధ్యాయులు నిత్యం కృత్యాలను ఉపయోగించి బోధన కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా మేళాలో 110 కృత్యాలు ఏర్పాటు చేయగా అందులో అత్యుత్తమైన 10 కృత్యాలను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు పింగిలి విజయపాల్ రెడ్డి, జడ్జిలుగా భాగ్యశ్రీ, ప్రవీణ్, విజయభాస్కర్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది, సీఆర్పీలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం



**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 30 (ప్రజాజ్యోతి) :**
డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టోరల్ ముసాయిదా, పోలింగ్ స్టేషన్ డ్రాఫ్ట్ ముసాయిదాలో అభ్యంతరముల పై చర్చించుటకు మండలంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శేషాద్రి సూరి శనివారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఉదయం 11 గంటలకు సమావేశం ఏర్పాటు చేసి ఐదు గంటల వరకు అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో తెలపడంతో రాజకీయ పార్టీ నాయకులు అభ్యంతరం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాజీ మార్కెట్ చైర్మన్ పేరం రాము మాట్లాడుతూ స్థానికేతరులను ఓటర్ లిస్టులో నమోదు చేశారని, వలస పోయినవారు ఐదు గంటల వరకు అభ్యంతరాలు తెలిపాలని అనటంపై ప్రశ్నించారు. అధికారులు ముందుగా పత్రికా ప్రకటన గ్రామాలలో టామ్ టామ్ వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.